సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

20న సమ్మెను జయప్రదం చేయండి

• ఉగ్రవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం • మేడే సభలో ఎంపి.గఫూర్ పిలుపు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐక్యంగా ఈనెల 20న దేశ్యాసమ్మెను జయప్రదం చేయాలని, మేడే స్ఫూర్తితో ఉగ్రవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని ఉద్యోగ, కార్మిక వర్గానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎంఎ.గఫూర్ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా కర్నూలు న్యూ సిటీ సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో వాడవాడలలా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ముగించుకొని బళ్లారి చౌరస్తాకు చేరుకున్న కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో ప్రదర్శన చేశారు. మేడే వర్ధిల్లాలి.. మార్క్సిజం, లెనినిజం వర్ధిల్లాలి, కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్లు రద్దుచేయాలని, మతోన్మాదం, ఉగ్రవాదంనశించాలని, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మార్కెట్ యార్డుకు చేరుకున్నారు. అనంతరం సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ... అమెరికాలోని చికాగో నగరం లో 1886 మే ఒకటిన కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటం చేసి ఎందరో కార్మికులు, నాయకులు ప్రాణ త్యాగాలు చేసి 8 గంటల పని విధానం సాధించారన్నారు. మే ఒకటిని కార్మిక వర్గం మరిచిపోకుండా కార్మికుల హక్కుల దినంగా మేడేను పండగలా జరుపుకుంటున్నారన్నారు. కార్మికుల హక్కులు హరించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యజమానులకు అనుకూలంగా కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్లను తెచ్చాయన్నారు. ఈ లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలన్నారు. పెరుగుతున్న నిరుద్యోగము, నిత్యవసర వస్తువుల ధరలు ప్రాజెక్టులు, పరిశ్రమలు, రైతుల గిట్టుబాటు ధరలు, మొదలకు సమస్యలతో ప్రజలు సతమత మవుతుంటే వాటిని పరిష్కరించ కుండా ప్రజలను పక్కదారిమళ్లిం చడం కోసం ఐక్యంగా ఉన్న భారతదేశ పౌరులను విభజించు పాలించు అనే బ్రిటిష్ వాడిపాలసీని అమలుచేయడానికి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నదన్నారు. మతోన్మాదానికి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటం చేసి ప్రజల మధ్య ఐక్యతను కాపాడాలన్నారు. కార్మికుల హక్కుల కోసం లేబర్ కోడ్ల రద్దు, ఇఎస్ఐ, పిఎఫ్, పని భద్రత, కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం తదితర డిమాండ్లతో మే 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శ్రామిక మహిళ జిల్లా నాయకులు పి. నిర్మల సిఐటియు నాయకులు టి.రాముడు గారులు మాట్లాడుతూ దేశంలో మహిళలకు, దళితులకు మైనార్టీలకు రక్షణ కల్పించడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. మహిళలు దళితులు మైనార్టీల హక్కుల పరిరక్షణకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాడి కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజలకు భారమవుతున్న ట్రూ ఆఫ్ చార్జీలు, స్మార్ట్ మీటరు పెట్టి ప్రజలపైన కరెంటు భారాలు వేయాలనుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్మార్ట్ మీటర్లను రద్దుచేసి కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. మూడో తారీకు నుండి జరగబోతున్న మేడే వారోత్సవాలను కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మే డే సందర్భంగా కార్మిక వర్గం ప్రతిజ్ఞ బూని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుదామని పిలుపునిచ్చారు. సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయిబాబా, కె.ప్రభాకర్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.అలివేలు, నాయకులు ధనలక్ష్మి, ఎస్.శ్యామల వి.ఉమా, సిఐటియు నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె. సుధాకరప్ప, ఎస్ఎండి రఫీ, చలపతి, జి.ఏసు, ఎం.వెంకటేశ్వర్లు ఇ.విజయుడు, ఎస్.షబానా, బీసన్న, రామకృష్ణ, నాగరాజు, మనోహర్, చిన్నబడేసా, మద్దిలేటి, ఎం.మల్లికార్జున విష్ణుమూర్తి, దేవరాజు, కోటేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గఫూర్

నివాళులర్పిస్తున్న గఫూర్, గౌస్‌దేశాయ్, రాధాకృష్ణ, ఆనంద్‌బాబు

అభివాదం చేస్తున్న నాయకులు

ప్రదర్శన నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు

మేడే స్ఫూర్తితో ఉద్యమం : మాజీ ఎమ్మెల్యే ఎంఎ.గఫూర్

మేడే ఎర్రజెండా పోరాట స్ఫూర్తితో కార్మిక కర్షక హక్కుల సాధనకు అలుపెరుగని పోరాటాలు నిర్వహిద్దామని సిపిఎం సీనియర్ నాయకులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎంఎ.గఫూర్ పిలుపునిచ్చారు. సిపిఎం కర్నూలు జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్‌లో దక్షణ భారత ఉద్యమనేత పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహానికి ఎంఎ గఫూర్, సిపిఎం జిల్లా కార్యదర్శి డి గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్. రాధాకృష్ణ, ఎండి.ఆనంద్ బాబు, టి రాముడు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని గఫూర్ ఆవిష్కరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్ అధ్యక్షతన జరిగిన సభను ఉద్దేశించి ఎంఎ గఫూర్ మాట్లాడుతూ తెల్లని జండా పట్టి తమ హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న కార్మికులపై ఉక్కు పాదం మోపిన పెట్టుబడిదారీ వర్గం వికృత చేష్టల్లో అమరులైన వీరుల రక్తంలో తడిసి వెలసిన జండానే.. ఎర్రజండా అన్నారు. ఈ జెండా ప్రపంచవ్యాప్తమైనదని, ఎనిమిది గంటల పనిదినాన్ని అమెరికా దేశంలోని చికాగో నగరంలో వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించినది నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ అనుభవిస్తున్నా రన్నారు. ఆ కార్మిక పోరాట స్ఫూర్తితోనే చైనా, వియత్నాం, క్యూబా లాంటి అనేక దేశాల్లో శ్రామిక ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వన పోరాడి కార్మిక రాజ్యాన్ని స్థాపించారన్నారు. కార్మికుల కష్టజీవులు పక్షాన అదే బాటలో సిపిఎం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి నిర్మల, నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ నరసింహులు, నగర నాయకులు భాస్కర్, సుజాత, ఉమాదేవి, వెంకటేశ్వర్లు, రాజు, లోకేష్ సుంకన్న, చిట్టి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాకారులు

4న నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల4న నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీట్, యుజి పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్లు, లైన్ డిపార్టుమెంటు అధికారులు, పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 16 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలన్ని కర్నూలు నగరంలోనే ఉన్నాయన్నారు. పరీక్షకు మొత్తం 4466 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్‌లో విధానంలో పరీక్ష జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 1-30 గంటల తరువాత విద్యార్థులను అనుమతించరని తెలిపారు. ప్రతి 4 కేంద్రాలకు ఒక జిల్లా అధికారిని నియమించామని, ఏ ఒక్క చిన్న సంఘటన కూడా జరగకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి పోలీసు అధికారిని నియమించామన్నారు. సెంటర్ అబ్జర్వర్‌ను కూడా నియమించామన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లకు ట్రైనింగ్ ఇచ్చామన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ విధించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని తహసీల్దార్లు, పోలీసు అధికారులను ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను పోలీసు సహకారంతో తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. వికలాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్‌చైర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో అభ్యర్థులకు ట్రాఫిక్ వల్ల ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు తగినన్ని ఏర్పాటు చేయాలని, ట్రిబుల్ ఐటి డిఎం సెంటరుకు సంబంధించి పైకి వెళ్లేందుకు బస్సులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆర్‌టిసి అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా అధికారులు సెంటర్లను విజిట్ చేసి సౌకర్యాలన్నీ ఉన్నాయా లేదా అని పరిశీలించాలన్నారు. నీట్ యుజి నియమ నిబంధనలను తప్పక పాటించాలని అధికారులను ఆదేశించారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అడిషనల్ ఎస్పి హుస్సేన్ పీరా, డిఎస్పి బాబు ప్రసాద్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, నోడల్ ఆఫీసర్ (కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్) పాయల్ ప్రియదర్శిని, డిఇఓ శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

- ఎన్‌హెచ్ 340 పనులను పర్యవేక్షించిన కలెక్టర్

జాతీయ రహదారి 340 సిలో పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎన్‌హెచ్ 340 సిపిడిని ఆదేశించారు..గురువారం నంద్యాల చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న ఎన్‌హెచ్ 340 సి నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న ఎన్‌హెచ్ 340 సికి సంబంధించి ఎల్లమ్మ దేవాలయం, మిలిటరీ కాలనీ, గార్గేయపురం చెరువు వద్ద పనులు పెండింగ్ ఉన్నాయన్నారు. భూసేకరణ పూర్తి చేసి స్వాధీనం చేసి, నెల రోజులైనా ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులను ప్రశ్నించారు. కాంట్రాక్టర్లను పిలిపించి వారితో మాట్లాడి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎన్‌హెచ్ 340 ఆపరేషనల్ మెయింటెనెన్స్ సెంటర్‌లో నిర్వహిస్తున్న సిసి కెమెరాల నిర్వహణను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్‌హెచ్ 340 సి పిడి పద్మజ, ఆర్ అండ్‌బిఇఇ శంకర్ రెడ్డి, కర్నూలు ఆర్‌డిఓ సందీప్ కుమార్, కర్నూలు మండల తహసీల్దార్ రమేష్ బాబు, నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీతా బాయి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా, ఎమ్మెల్యే దస్తగిరి

జిల్లాలో 98 శాతం పింఛన్ల పంపిణీ

- వెంకయ్య పల్లెలో పంపిణీ చేసిన కలెక్టర్

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పథకం కింద మే మాసంలో జిల్లాలో అర్హులైన 2,37,828 మంది పెన్షన్ లబ్ధిదారులకు గాను గురువారం 2,22,416 లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. జిల్లాలో దాదాపుగా 98శాతం పింఛన్లను పంపిణీ పూర్తి చేశారు. కర్నూలు మండలంలోని వెంకయ్యపల్లె గ్రామంలో మాసుంబీ, గౌరమ్మలకు వితంతు పెన్షన్లు, షేక్ జిలేఖ బీకి,వృద్ధాప్యపింఛన్ వేమన్నకు వికలాంగ పింఛన్లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరితో కలిసి అందజేశారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్‌డిఓ సందీప్ కుమార్, డిఆర్‌డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

31వ వార్డులో వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న నాగేశ్వరరావు యాదవ్ , శైలజ

పింఛన్లు పంపిణీ చేసిన డిసిఎంఎస్ చైర్మన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు లోని కల్లూరు లో సచివాలయ సిబ్బంది మల్లీశ్వరి, హెల్త్ ఇన్‌స్పెక్టర్, 31 వార్డ్ టిడిపి నాయకులు శైలజ, రాంబాబు, మల్లీతో కలిసి వై.నాగేశ్వరరావు యాదవ్ ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను నగరంలోని రాఘవేంద్రనగర్‌లో పంపిణీ చేశారు. 30 సంవత్సరాలలో తొలిసారిగా ఒక్కరోజులో నే రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి 2730 కోట్ల పింఛన్ల మొత్తాన్ని అవ్వ తాతలకు పంపిణీ చేసి, వారిచేత శభాష్ అనిపించుకున్న ఘనత ఒక్క చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

పనులను ప్రారంభిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, అధికారులు, నాయకులు

అభివృద్ధి పనులు వేగవంతం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కల్లూరు అర్బన్ ప్రాంతంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. గురువారం 37వ వార్డు ఆదిత్య నగర్‌లో రూ.49.90 లక్షలతో సిసి రహదారి, 34వ వార్డు గీత నగర్ నందు రూ.9.90 లక్షలతో మురుగు కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లూరు అర్బన్ పరిధిలో రూ.8 కోట్ల విలువ గల అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మౌలిక సదుపాయాలు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కోటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని తెలిపారు.ప్రజల సహకారంతో మరిన్ని పనులు చేస్తామని అమే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఇ రాజశేఖర్, ఎంఇ శేషసాయి, డిఇఇ క్రిష్ణలత, ట్రైనీ ఎఇ నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందే

మేడే స్ఫూర్తితో పోరాటం

ప్రజాశక్తి -పత్తికొండ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలపై కార్మిక,కర్షకులు మేడే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్‌దేశాయ్ పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి అమలు చేయబో లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం పత్తికొండ పట్టణంలోని మేడే సందర్భంగా పలుచోట్ల సిఐటియు జెండాను నాయకులు ఆవిష్కరించారు. సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ అధ్యక్షతన నాలుగు స్తంభాల కూడలి దగ్గర బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ కార్యక్రమంలోడి.గౌస్‌దేశాయ్ మాట్లాడారు. ప్రపంచ కార్మిక వర్గం చరిత్రను 1886 అమెరికాలోని చికాగోలో కార్మిక తిరుగుబాటు విప్లవం ఏర్పడిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్. నిరుద్యోగులను అవకాశం గా తీసుకొని అనేక రంగాలలో ఇప్పటికే రోజు 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మే డే స్ఫూర్తితో పెట్టుబడుదారి విధానాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. బజారి హమాలి యూనియన్ నాయకులు రామాంజనేయులు, ఏపి రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, సిఐటియు మండల అధ్యక్షులు దస్తగిరి, సురేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్, ఆశ వర్కర్ల యూనియన్ నాయకురాలు అనిత, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసన్న తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు కలెక్టరేట్ : ఓర్వకల్లు మండల పరిధిలోని కేతవరం ఓర్వకల్లు నన్నూరు శకునాల హుస్సేనాపురం, ఉయ్యాలవాడ గ్రామాలలో ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ సిపిఎం, కార్యదర్శి బి నాగన్న, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌షాజహాన్ జి శ్రీధర్ రైతు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గౌస్ దేవాయి

మే డే స్ఫూర్తితో పోరాటం: సిపిఎం

కర్నూలు క్రైమ్ : మే డే స్ఫూర్తితో కార్మికులు పోరాటాలు నిర్వహించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కెవి.నారాయణ అన్నారు. కోడుమూరు మండలం, ఉల్చాల గ్రామంలో మేడే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.రాఘవేంద్ర తో కలిసి సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు సిపిఎం నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, పంచాయతీ కార్మికులు, విద్యార్థి యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

కోడుమూరు రూరల్ : సిపిఎం మండల కార్య దర్శి కె. రాజు. అధ్యక్షతన కోడుమూరు సుందరయ్య భవన్‌లో నిర్వహించారు. ఆవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఏ సుభాన్ జెండాను ఆవిష్కరించారు. మేడే ప్రాముఖ్యతను వివరించారు. ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు ముస్తఫా ఆవాజ్ నాయకులు ఆర్ ఖాజా మహమ్మద్.ఇషాక్, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కనికె లక్ష్మన్న, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు

సి బెళగల్ : బి. రాజు లు పేర్కొన్నారు. సి బెళగల్ కు విచ్చేసి సిఐటియు మండల కార్యదర్శి సుందరాజు, ఎఐటియుసి మండల అధ్యక్షులు మల్లికార్జున ల సమక్షంలోసిఐటియు డివిజన్ నాయకులు జె మోహన్, ఎఐటియుసి ప్రాంతీయ నాయకులు కార్మిక జెండావిష్కరణ ఘనంగా చేపట్టారు. మండల హమాలీ, ఆటో, అంగన్వాడీ, ఆశా,సంఘాలు పాల్గొన్నారు.

కర్నూలు కార్పొరేషన్: ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొనికర్నూల్ నగరంలోని న్యూ సిటీ సిటీ పరిధిలోని అన్ని అడ్డాలలో సిఐటియు జెండా ఆవిష్కరణలు ఆటో కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్, ఆటో యూనియన్ న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి సిఐటియు బి రాధాకృష్ణ జెండాలను ఎగుర వేసి మేడే ప్రావయుఖ్యతను వివరించారు.

ప్రజాశక్తి వెల్దుర్తి : వెల్దుర్తి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు రాజు, మండల ఉపాధ్యక్షులు మారెన్న చిన్న యేసు ఆధ్వర్యంలో డప్పులతో ప్రదర్శన నిర్వహించారు. మోటర్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్‌లో మాజీ మండల అధ్యక్షులు దశరథ రామి రెడ్డి జెండావిష్కరణ చేశారు. బజార్ హమాలి యూనియన్ ఆఫీస్ ముందు సిఐటియు జిల్లా కార్యదర్శి జె. నాగేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. పాత బస్టాండ్ లోని బజార్ అమాలి యూనియన్ సిఐటియు జెండాను ఆ సంఘం సీనియర్ నాయకులు పెద్ద యేసు, న్యూ బస్టాండ్ మరియు రామళ్లకోట మోటర్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ నందు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం మేడే ప్రాముఖ్యతను వివరించారు.

ఓర్వకల్లులో జి.రామకృష్ణ



కోడుమూరులో మాట్లాడుతున్న అవాజ్ నేత సుభాన్

గూడూరులో మాట్లాడుతున్న కెవి.నారాయణ

యుటిఎఫ్ జిల్లా కార్యలయంలో మేడేలో పాల్గొన్న సురేష్‌కుమార్, తదితరులు

యుటిఎఫ్ కార్యాలయంలో మేడే వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు నగరంలోని సోమిశెట్టి నగర్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు యుఆర్ఏ రవికుమార్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్ అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల దీర్ఘకాలిక పెండింగులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నవీన్ పాటి మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో ఉపాధ్యాయులు తమ హక్కుల సాధనకు పోరాటం చేయాలని కోరారు. జిల్లా సహాధ్యక్షుడు జి.హేమంత్ కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి కె.యెహోషువ జిల్లా కార్యదర్శులు ఎటి తిమ్మన్న, దుర్గాప్రసాద్ , ఇబ్రహీం, జిల్లా సీనియర్ నాయకులు జయరాజు, మారెప్ప ,హనుమంతు సురేష్, ప్రసాద్ ,సర్వేశ్వర్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు బీడీ సుధీర్ రాజు పాల్గొన్నారు.

మేడే సందర్భంగా ప్రజాశక్తి సిబ్బంది రక్త పరీక్షలు చేస్తున్న మెడికవర్‌సిబ్బంది

ప్రజాశక్తి కార్యాలయంలో మేడే

- మెడికవర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో గురువారం మేడే వేడుకలు నిర్వహించారు. ఎర్రజెండాను మెడికవర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఇమ్రాన్ ఎగురువేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. 30 మంది ప్రజాశక్తి సిబ్బందికి బిపి, షుగర్, లిపిడ్ ప్రొఫైల్, ఇసిజి పరీక్షలు నిర్వహించారు. ఉచిత వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో మెడికవర్ క్యాంపు ఇంఛార్జి కొండారెడ్డి, కో ఆర్డినేటర్ శేషనాయుడు, నర్సులు మద్దీశ్వరి, లక్ష్మి, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహా, డెస్క్ ఇంఛార్జి పానుగంటి చంద్రయ్య, ఎడిషన్ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

మంత్రాలయంలో ట్రా'ఫికర్'

- సమస్యతో వాహన దారుల ఇక్కట్లు - మండుటెండలో పోలీసుల అవస్థలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాల యంలో ట్రాఫిక్ సమస్యతో వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్‌న నియంత్రిం చేందుకు మండుటెండలో పోలీసులు అవస్థలు పడ్డారు. గురువారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై ప్రత్యేక వాహనాల ద్వారా అటు మాధవరం ఇటు ఎమ్మిగనూరు మీదుగా వందల కొద్ది వాహన దారులు మంత్రాలయం చేరుకున్నారు. రాఘవేంద్ర సర్కిల్ చేరుకునేందుకు గంటల వరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్లపైనే భక్తులు వాహనాలు నిలపడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు మండుతున్న ఎండలో రోడ్డుపై అటు.. ఇటు తిరిగి వేసిన ఖాకీ డ్రెస్‌తో ఉక్కపోతతో పోలీసులు అవస్థలు పడ్డారు. సిఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మొత్తం ట్రాఫిక్ నియంత్రణలో తలమునకలయ్యారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఊరి వెలుపలే వాహనాలకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని, అప్పుడే ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందని భక్తులు, గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

చిత్ర లేఖనంలో విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి - మంత్రాలయం

ముకుంద ప్రియ గీసిన చిత్రం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామి చిత్రాన్ని పెన్సిల్‌తో వేసి చిత్రలేఖనంలో ముకుంద ప్రియ అనే విద్యార్థిని తన ప్రతిభను చూపారు. స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన సుజిత, మల్లికార్జున కుమార్తె ముకుంద ప్రియ శ్రీవైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేసుకుని 9వ తరగతిలోకి అడుగు పెడుతున్నారు. గతంలో కూడా సుద్దముక్కతో రాకెట్‌ను వేసి సూక్ష్మ కళాకారిణి ప్రతిభ చూపిన ముకుంద ప్రియ వేసవి సెలవులు ఉండడంతో చిత్ర లేఖనంపై దృష్టి సారించారు. అందులో భాగంగానే రాఘవేంద్రస్వామి బాలకృష్ణుని మూర్తిని ముఖానికి హత్తుకునే విధంగా బృందావనంతో పాటు చిత్రం వేసిన రూపం, శివుడు, ఆంజనేయస్వామి రూపాలను వేసిన చిత్రాలు సోషల్ మీడియాలో హల్‌చల్ అవుతున్నాయి. విద్యార్థిని గురువారం పలువురు అభినందించారు.

ఎస్ఐగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరి ఎస్ఐగా ఎపి.శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కోడుమూరు పోలీసు స్టేషన్‌లో ఉన్న ఆయనను చిప్పగిరి ఎస్ఐగా నియమిస్తూ ఇటీవల ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రజలకు రక్షణ కల్పిస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేదని లేదని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ సతీష్ కుమార్ కర్నూలు టూ టౌన్ పోలీసు స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

కార్మిక హక్కుల సాధనకు సమిష్టి పోరాటం

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ
- ఘనంగా మేడే వేడుకలు

ప్రజాశక్తి - ఆలూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కుదించి బానిస బతుకులోకి నెడుతున్నాయని, కార్మికులందరూ హక్కుల సాధనకు కలిసికట్టుగా పోరాడాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణ స్వామి కోరారు. గురువారం మే డే సందర్భంగా ఆలూరులోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో యుఇఇయు, యుఇసిడబ్ల్యుయు జెండాను నాగేంద్రప్ప ఎగురవేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో హమాలీ సంఘం నాగరాజు అధ్యక్షతన కెపి.నారాయణ స్వామి జెండాను ఎగురవేశారు. అక్కడి నుంచి డప్పులతో ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ మీదుగా బస్టాండ్ చేరుకున్నారు. ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాసులు అధ్యక్షతన బాలన్న జెండాను ఎగురవేసి, కేక్ కట్ చేశారు. గోవర్ధన్ టాకీస్ ఏరియా హమాలీ సంఘం నాయకులు నాగరాజు అధ్యక్షత న పిఎస్.రాధాకృష్ణ జెండాను ఎగురవేసి సిఐటియు కార్యాలయానికి చేరుకొని కార్యాలయంలో సీనియర్ నాయకులు ఈశ్వర్ గౌడ్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ, కెపి.నారాయణ స్వామి మాట్లాడా రు. ఎంతోమంది కార్మిక హక్కుల సాధనకు ప్రాణాలర్పిం చారని, వారి హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు కోడ్‌లుగా కుదించి బానిసలుగా మార్చి వెట్టిచాకిరీ చేయించాలని కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. వీటిని తిప్పికొట్టేందుకు కార్మికులందరూ కలిసికట్టుగా పోరాడాలని కోరారు. నాయకులు షాకీర్, ఈరన్న, రత్నమ్మ, విఠల్, మైనా, గోవర్ధన్, వీరేష్, దేవేంద్రప్ప, మాబు, కాలప్ప, గౌసియా పాల్గొన్నారు. **ఆదోని**లో మేడే సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామాలు, వార్డు, కూడలిలో, ప్రభుత్వ కార్యాలయాల ముందు ఎర్రజెండా రెపరెపలాడింది. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలను కార్మికులు సంఘటితంగా అడ్డుకునే దిశగా పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు కోరారు. సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన, గోపాల్, రూరల్ అధ్యక్షులు రామాంజనేయులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు పోరాడాలన్నారు. ఆదోని ఆర్‌టిసి డిపో ముందు ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు అజీమ్ ఖాన్ అధ్యక్షతన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.ఈరన్న జెండావిష్కరణ చేశారు. హమాలీ యూనియన్ అధ్యక్షులు వెంకటేశులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎర్రజెండాను అంజిబాబు ఆవిష్కరించారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కె.వెంకటేశులు, అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ఉపాధ్యక్షులు డి.లక్ష్మన్న, బి.వెంకటేష్, మండల అధ్యక్ష, కార్యదర్శులు జె.రామాంజనేయులు, బి.వీరారెడ్డి జెండా ఆవిష్కరణలు చేశారు. 8 గంటల పని విధానం, ఉద్యోగుల రక్షణ కోసం కార్మికులు పోరాడి సాధించుకున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ వ్యక్తులకు అప్పజెప్పి కొత్త ఉద్యోగాలకు అవకాశం లేకుండా చేస్తోందని మండిపడ్డారు. నిరుద్యోగ సమస్య పెరిగిపోతోందని తెలిపారు. నాయకులు వీరేష్, వెంకటేష్, రాజు, ఈరన్న, హజరత్ బాష, ఈరప్ప, శివ, రామాంజనేయులు ఉన్నారు. **దేవనకొండ** మండలంలో మేడే వేడుకలను సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఘనంగా నిర్వహించారు. దేవనకొండ, తెర్నేకల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన అరుణ పతాకాలను ఐదు చోట్ల ఎగురవేశారు. దేవనకొండలో స్థానిక సంత మార్కెట్ నుంచి బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున కార్మికులు ర్యాలీ నిర్వహించి ఆటపాటలతో చిందులు వేశారు. సిఐటియు మండల కార్యదర్శి అశోక్, వ్యకాస మండల కార్యదర్శి మహబూబ్ బాషా అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎమ్‌డి.ఆనంద్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు బి.వీరశేఖర్, నాయకులు పరమేష్, నాగేష్, జ్యోతిలు అరుణ పతాకాలను ఎగురవేశారు. సిపిఎం సీనియర్ నాయకులు పాండు, బజారి, గాజుల శ్రీనివాసులు, యూసుఫ్ బాష, పరమేష్, దొడ్డప్ప, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు రంగన్న, నాగరాజు, రంగడు, శేఖర్, సుధాకర్, రవీంద్ర, తిక్క రాముడు, పురుషోత్తం, అయ్యాసవ్, నాగేంద్ర, కాంతయ్య, మహేంద్ర, బడే సాబ్, మహేష్, రాము, వెంకటలక్ష్మి, లక్ష్మి, మంగమ్మ, తిమ్మప్ప, విశ్వనాథ్, పరమేష్, వలీ, మనోహర్, ఇనయతుల్లా, రామాంజనేయు లు పాల్గొన్నారు. **కోసిగి** ఆర్‌టిసి బస్టాండ్ ముందు, వాల్మీకి సర్కిల్‌లో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యకాస జిల్లా అధ్యక్షులు కె.లింగన్న ఎర్ర జెండాను ఎగురవేశారు. ముందుగా ఆర్‌టిసి బస్టాండ్ నుంచి వాల్మీకి సర్కిల్ వరకు వందలాది మంది కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. సిఐటియు మండల కార్యదర్శి రాముడు అధ్యక్షతన సభ నిర్వహించా రు. రైతుసంఘం మండల కార్యదర్శి వీరేష్, పూజారి శ్రీనివాసులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు హెప్సిబా రాణి, లూసమ్మ, వరలక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సుజాత, వెంకటమ్మ, ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్, మురళీ, చిన్నన్న, వీరేష్, అంజి, వ్యకాస నాయకులు నాగేంద్ర, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వీరేష్, హనుమంతు, కెవిపిఎస్ మండల నాయకులు రామకోటి, హనుమంతు, ప్రకాష్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** తేరు బజారులో సిపిఎం కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు జెండాను ఎగురవేశారు. అలాగే పట్టణంలోని శివ సర్కిల్ పరిధిలో 3, సోమప్ప సర్కిల్ పరిధిలో 3, గోనెగండ్ల బైపాస్ రోడ్డు, సోగనూరు రోడ్డు, ఎన్‌టిఆర్ కాలనీ, పూల మార్కెట్ తదితర ప్రాంతాల్లో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు, ప్రజాసంఘాల నాయకులు దేవ సహాయం జెండాలు ఎగురవేశారు. అనంతరం పట్టణంలోని పద్మశాలి కల్యాణ మండపంలో సదస్సు నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు హనుమంతు, గోవర్ధనమ్మ, శైలజ, నాగలక్ష్మి, శివలక్ష్మి, లక్ష్మీ నరసయ్య, రమేష్, సురేష్, సుభాన్, అబ్దుల్లా పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లోని సోమప్ప సర్కిల్ దగ్గర యుటిఎఫ్ జెండాను సీనియర్ నాయకులు మాదన్న ఎగురవేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు గుమ్మల బాబు, కౌలన్న, రాష్ట్ర కౌన్సిలర్లు నాగమణి, ఎల్లప్ప మాట్లాడుతూ... సిపిఎస్ రద్దు కోసం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు, ఉపాధ్యాయుల బోధనేతర పనుల రద్దుకు ఉపాధ్యాయులు పోరాటం చేయాలని కోరారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాజు, మండల నాయకులు చంద్రపాల్, నీలి నాగరాజు, లక్ష్మన్న, ఎస్.సుధాకర్, ప్రశాంత్, భూపాల్, ప్రసాద్, మల్లారి నాగరాజు, సుధాకర్, నాగేశ్వర రావు, శంకరయ్య, భాగ్యరాజు, దేవపాల్, నరసింహ, రవి, ఆంజనేయులు, కె.రాజు, తిరుపాల్, మానుకుంద రాజు పాల్గొన్నారు. అలాగే పాత మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు జెండాను ఎగురవేశారు. సిఐటియు మండల కార్యదర్శి బి.రాముడు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కె.ఇస్మాయిల్, జి.నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయాస్ యూనియన్ నాయకులు పి.రాజు, బి.మునీంద్ర, కె.ఖాజా, బోరు బాషా, పల్లవి రాజు, బి.రంగస్వామి, శాంతి రాజు, రంగన్న, దేవి మాత పాల్గొన్నారు. **గోనెగండ్ల**లో మేడే వేడుకలను సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్లా హాజరై పతాకాన్ని ఎగురవేశారు. సిపిఎం మండల శాఖ కార్యదర్శి కరుణాకర్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు వేణు, పంచాయతీ కార్మికులు మునెప్ప, బతుకన్న, నరసింహులు, వీరేష్, రాఘవ, రాజు పాల్గొన్నారు. **హొళగుంద** బస్టాండ్, సమతాగేరి గ్రామాల్లో సిఐటియు నాయకులు రామాంజనేయులు అధ్యక్షతన మే డే వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిఐటియు సీనియర్ నాయకులు వెంకటేష్, కట్టప్ప, మండల కార్యదర్శి నాగరాజు చేతుల మీదుగా జెండాను ఎగురవేశారు. హమాలీలు గంగన్న, నగేష్, నారాయణ, వెంకటేష్, ఉల్లిగయ్య, ఈరన్న, సిద్ధప్ప పాల్గొన్నారు. **నందవరం**లో సిఐటియు ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప అధ్యక్షత వహించగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివలక్ష్మి జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలోని రాయచోటి గ్రామంలో సీనియర్ నాయకులు దేవపుత్ర, నాగులదిన్నెలో ఏల్లేష్ జెండాను ఎగురవేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.గురుశేఖర్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శివలక్ష్మి మాట్లాడుతూ... కార్మికుల ఐక్యతకు నిదర్శనం మేడే అని తెలిపారు. సిపిఎం రాయచోటి శాఖ కార్యదర్శి స్వామి దాసు, నాయకులు నల్లన్న, విఆర్ఎల సంఘం నాయకులు కోదండం, బజారి, తిమోతి, నాగన్న, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు శివలక్ష్మి, మాధవి, మహాలక్ష్మి, పుణ్యవతి, రామలక్ష్మి, వసంత, కెవిపిఎస్ నాయకులు నరసింహ, జాన్ పాల్గొన్నారు. **ఆస్పరి**తో పాటు చిగిలి, కైరుప్పల, జొహరాపురం గ్రామాల్లో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో యూనియన్ నాయకులు జెండాను ఎగురవేశారు. స్థానిక సుందరయ్య భవనం వద్ద సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ జెండాను ఎగుర వేశారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. మండల కమిటీ సభ్యులు మల్లేష్, రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగస్వామి, మధు రెడ్డి, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రవి, రజక సంఘం మండల కార్యదర్శి ఈరన్న, నాయకులు ఇబ్రహీం, చిన్న మల్లేష్, నరేంద్ర, తిప్పన, చిన్న ఈరన్న, నాగరాజు, ప్రకాష్, ఆటో యూనియన్ నాయకులు కుమార్, శీనప్ప, మహానంది, హరి, కిష్టప్ప పాల్గొన్నారు. ఆస్పరితో పాటు కైరుప్పల గ్రామంలో మేడే వేడుకలను ఎఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య, ఎఐటియుసి తాలూకా అధ్యక్షులు కృష్ణమూర్తి చేతుల మీదుగా జెండాను ఎగురవేశారు. కైరుప్పల గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, శీను ఎఐటియుసి జెండాను ఎగురవేశారు. ఎఐటియుసి మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి జైపాల్, నాయకులు పాండు, గోవిందు, వీరశేఖర్, రంగస్వామి, పరమేష్, శ్రీనివాసులు, రామకృష్ణ పాల్గొన్నారు. **మంత్రాలయం**లో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రామచంద్ర సర్కిల్‌లో జెండాను ఎగురవేశారు. సిఐటియు నాయకులు హెచ్.జయరాజు మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లు హనుమంతమ్మ, సునీత, కవిత, స్వప్న, జానకమ్మ, అంగన్వాడీ హెల్పర్లు మరియమ్మ, నిర్మల, లక్ష్మి, ఆశా వర్కర్లు రత్నమ్మ, శైలజ, రామలక్ష్మి, సిఐటియు నాయకులు ప్రాణేష్, వీరేష్, ప్రసంగి, ఆంధ్రయ్య పాల్గొన్నారు. **హాలహర్వి**లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు జెండాను మండల అధ్యక్షులు కృష్ణ ఎగుర వేశారు. హమాలీ సంఘం అధ్యక్షులు దుర్గప్ప, రైతు సంఘం నాయకులు ధనుంజయ్య, సిద్ధాపురం నాయకులు రామాంజనేయులు, వీరేష్, రమేష్, భీమప్ప, ఆనంద్ పాల్గొన్నారు. **కౌతాళం**లో సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. సిపిఎం కార్యాలయంలో సిపిఎం సీనియర్ నాయకులు కె.మల్లయ్య జెండాను ఎగురవేశారు. కార్యాలయం నుంచి ర్యాలీగా డ్రమ్స్‌తో బయల్దేరి అంబేద్కర్ సర్కిల్ దగ్గర పార్టీ జెండాను మండల కార్యదర్శి బి.ఈరన్న, సిఐటియు జెండాను ఆటో కార్మిక సంఘం కార్యదర్శి బిజనాగరాజు ఎగురవేశారు. డివైఎఫ్ఐ నాయకులు ఎ.వీరేష్, ఆటో యూనియన్ (సిఐటియు) నాయకులు నాగరాజు, పవన్, హనుమంతు, రామలింగ, వీరేష్, నారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

ఆలూరులో జెండాను ఎగుర వేస్తున్న రాధాకృష్ణ

ఆదోనిలో జెండాను ఎగురవేస్తున్న అంజిబాబు

దేవనకొండలో...

ఎమ్మిగనూరులో యుటిఎఫ్...

ఆస్పరిలో

నందవరం మండలంలో...

కోసిగిలో...

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్

ప్రజాశక్తి- దేవనకొండ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ తెలిపారు. గురువారం మండలంలోని కొత్తపేట గ్రామంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా త్వరలోనే టిడిపి ప్రభుత్వం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రోడ్లను, పట్టణ రహదారులను పూర్తిగా విస్మరించిందని, కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. ఎంపిడిఒ రమణారావు, టిడిపి మండల నాయకులు ఈదుల దేవర బండ సుభాన్, కప్పట్రాళ్ల మల్లికార్జున, బడిగింజల రంగన్న, బంటుపల్లి వెంకట స్వామి గౌడ్, వెలమకూరు సర్పంచి భాస్కర్, మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్, టిడిపి నాయకులు నాగేష్ నాయుడు, చిన్న రాముడు, మంచాల తిమ్మప్ప, నాగేశ్వర రావు, సుధాకర్, మహేష్, రుద్రగౌడ్, సతీష్ పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లో ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది చేతుమీదుగా పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. 30వ వార్డులో భర్త చనిపోయిన నెలకే మాల సుగుణమ్మకు టిడిపి నాయకులు విజయలక్ష్మి పింఛను అందజేసి సోమప్ప నగర్, తిలక్ నగర్‌లో పర్యటించారు.

దేవనకొండలో పింఛను అందజేస్తున్న వీరభద్ర గౌడ్

ఎమ్మిగనూరులో పింఛను అందిస్తున్న విజయలక్ష్మి

ప్రజా జీవనానికి టిడిపి గ్యారెంటీ

- ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ఇది కేవలం పింఛను కాదని, ప్రజల జీవన గమ్యానికి టిడిపి ఇచ్చే గ్యారెంటీ అని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కోటెకల్ పంచాయతీకి చెందిన బోడబండ గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఎన్‌టిఆర్ భరోసా పథకాన్ని పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా బోడబండ గ్రామంలోని మారెమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద రూ.10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ కురవ మల్లయ్య, టిడిపి మండల ఉపాధ్యక్షులు అయ్యాలప్ప, తిమ్మాపురం వెంకటేష్ పాల్గొన్నారు. కలుగొట్ల గ్రామంలో జరిగిన ఊరి దేవర సందర్భంగా నరసన్న, కొండన్న నివాసంలో ఏర్పాటు చేసిన విందులో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

భక్తజన సంద్రం.. మంత్రాలయం...

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని శ్రీరాఘవేంద్రుని సన్నిధి భక్తజన సంద్రంగా మారింది. గురువారం రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై బస్సులు, రైళ్ల ద్వారా ప్రయివేట్ వాహనాల్లో వచ్చిన భక్తులు గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకునేందుకు మండుటెండలను సైతం లెక్క చేయకుండా బారులు తీరారు. స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు విశేష పూజలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకిలో ఉంచి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీమఠం ప్రాకారంలో పల్లకోత్సవం నిర్వహించారు.

రాఘవేంద్రుని దర్శించుకున్న ప్రముఖులు

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని గురువారం ప్రముఖులు దర్శించుకున్నారు. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్.యడ్యూరప్ప, శివమొగ్గ ఎంపీ బివై.రాఘవేంద్రలు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం రాత్రి మంత్రాలయం చేరుకున్నారు. గురువారం దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, సహాయక పిఆర్ఒ హొన్నాళ్లి వ్యాసరాజాచార్ స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు వారికి జ్ఞాపికను అందజేశారు.

జ్ఞాపికను అందజేస్తున్న పీఠాధిపతులు

గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరం

- గ్రంథాలయ అధికారి అబ్దుల్ రసూల్

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రంథాలయాల వల్ల వృద్ధులకు, చిన్నారులకు కావాల్సిన పుస్తకాలు, న్యూస్ పేపర్లు తీసుకొని చదవడం వల్ల బయట జరిగే సమాచారం అంత తెలుసుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని గ్రంథాలయ అధికారి అబ్దుల్ రసూల్ తెలిపారు. గురువారం చిప్పగిరి గ్రంథాలయ కార్యాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను మూడోరోజు జరుగుతున్న నేపథ్యంలో చిన్నారులకు కథలు, ఆట పోటీలు నిర్వహించారు. క్యాంపునకు పెద్ద ఎత్తున చిన్నారులు, వృద్ధులు హాజరయ్యారు. ఈ సమ్మర్ క్యాంపును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చిప్పగిరిలో పుస్తకాలు చదువుతున్న వృద్ధులు, చిన్నారులు

ఆటపాటలతో ఉల్లాసంగా విద్యార్థులు

ప్రజాశక్తి - కౌతాళం

ఆటపాటలతో విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని గ్రంథాలయ అధికారి మధు లీల తెలిపారు. గురువారం సమ్మర్ ఓరియంటేషన్ కార్యక్రమం స్థానిక గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అన్ని భాషల్లోనూ చదవడం నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు విద్యారంగంలో రాణించాలంటే పుస్తక పఠనం, ఆటలు పాటలు కీలకమన్నారు. పిల్లల తల్లిదండ్రులు కూడా కథల పుస్తకాలు చదవడం అలవాటు చేయాలని కోరారు. గ్రంథాలయంలో జరిగే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కౌతాళం...

పిఎం సభకు టిడిపి నాయకులు

ప్రజశక్తి - ఆదోని

అమరావతిలో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ సభకు ఆదోని నుంచి టిడిపి నాయకులు బయల్దేరి వెళ్లారు. సభ విజయవంతం అవ్వాలని, అమరావతి అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ కొంక మీనాక్షి నాయుడు కోరారు. గురువారం ఆదోని నియోజకవర్గం నుంచి రెండు బస్సుల్లో 150 మంది బయల్దేరారు. తహశీల్దార్ శివరాముడు, కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, టిడిపి పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు భూపాల్ చౌదరి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి జెండా ఊపి బస్సులను అమరావతికి పంపారు. ఐటిడిపి అధికార ప్రతినిధి మదిరే వీరేష్, వాల్మీకి వెంకటేష్, ఆర్.షణ్ముఖ, ఐటిడిపి నాయకులు అంజలి, 11వ బూత్ కన్వీనర్ బల్లేకల్లు రామదాసు, దొడ్డనకేరి వీరేంద్ర, నారాయణ, బాలాజీ, శంకర్, నాగరాజ్ ఉన్నారు. **ఆస్పరి** మండలం నుంచి అమరావతిలో రాజధాని శంకుస్థాపనకు టిడిపి ఇన్‌ఛార్జీ వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు కూటమి నాయకులు తరలి వెళ్లారు. ఎంపిడిఒ గీతావాణి, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులను ఆర్‌టిసి బస్సులో ఎక్కించి అమరావతికి పంపారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రి నాయుడు మాట్లాడారు. రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ భీమేష్, ఆర్ఐ రంగస్వామి, విఆర్ఒలు సుధాకర్, మాబు సుభాన్, పంచా యతీ కార్యదర్శులు జంప్లా నాయక్, విజయ రాజు, కూటమి నాయకులు యుగంధర్, సతీష్, రాజు కుమార్, రంగనాథ్, మహేష్ పాల్గొన్నారు.

ఆదోని : సభకు బయల్దేరుతున్న నాయకులు

ఆస్పరి నుంచి వెళ్తున్న కూటమి నాయకులు

నేటి నుంచి కాశీరెడ్డి నాయన ఆరాధనోత్సవాలు

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని తువ్వదొడ్డి గ్రామంలో శుక్రవారం నుంచి కాశీరెడ్డి నాయన ఆరాధనోత్సవాలు జరగనున్నట్లు గ్రామ పెద్దలు గురువారం తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ట్రాక్టర్ ట్రాలీతో రివర్స్ గేరుతో నడపడం, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయా పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు అందించనున్నట్లు తెలిపారు. 3న గిరక బండి పోటీలు నిర్వహిస్తున్నట్లు, పోటీల్లో పాల్గొనేవారు ప్రవేశ రుసుం రూ.400 చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని చెప్పారు. గెలుపొందిన వారికి మొదటి, రెండు, మూడు, నాలుగు, ఐదో బహుమతుల కింద రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు, రూ.2,500 అందించనున్నట్లు తెలిపారు. 4న రాతిదూలం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు, ప్రవేశ రుసుం రూ.600 చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. గెలుపొందిన వారికి మొదటి, రెండు, మూడు, నాలుగు, ఐదో బహుమతుల కింద రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9618876416, 8247726999 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులకు మూడు రోజుల పాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ తెలిపారు. టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పి.నరసింహులు అధ్యక్షతన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు టిడిపి సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అశోక్ కుమార్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకురాలు డాక్టర్ సి.అరుణకుమారి మాట్లాడారు. ఈ సందర్భంగా పలుచోట్ల వారు జండావిష్కరణలు చేశారు. వారు మాట్లాడుతూ మేడే కార్మికుల పండగ దినమని తమ హక్కుల కొరకు కార్మికులు పోరాడి 8 గంటల పనివిధానాన్ని సాధించుకున్నారన్నారు. నేడు మన అనుభవిస్తున్న కనీస వేతనాలు నాడు చికాగో నగరంలో కార్మికులు అర్పించిన ప్రాణ త్యాగ ఫలితమే అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్మికుల పక్షపాతి అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయ నాయకులు దశరథ రమణ నాయుడు ,జిల్లా టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు ప్రభాకర్, చెన్నకేశవ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామకృష్ణ గోపాల్ నాయక్ భారత్‌గ్యాస యూనియన్ నాయకులు సోమశేఖర్ రెడ్డి సలాం దివాకర్ శ్రీను టిఎన్‌యుసి నాయకులు రామకృష్ణారెడ్డి, దేవరాజు, ఉమర్ బాష, మాధవ, నా రాజు బీసీ సంఘం నాయకులు సత్రం రామకృష్ణ జిల్లా నాయకులు కష్ణుడు పాల్గొన్నారు.



మేడేలో పాల్గొన్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అరుణకుమారి అశోక్ తదితరులు

జి జి హెచ్ లో క్యూఆర్ కోడ్ పై పేషెంట్లకు అవగాహన

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల విభాగాలైన మెయిన్ ఓపి కౌంటర్, ఎం సి హెచ్ పీడియాట్రిక్, ఫిజియోథెరపీ, సుశ్రుత భవన్ తదితర విభాగాలకు ఆసుపత్రి సూపరింటెండెంట్, డా కె వెంకటేశ్వర్లు రౌండ్స్ నిర్వహించి వైద్య సేవల గురించి పేషెంట్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల అభిప్రాయాన్ని స్మార్ట్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్ ఎంటర్ చేసి వారికి అందుతున్న వైద్య సేవలు అభిప్రాయాలు నమోదయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలోని పలు ఓపి, ఐపి విభాగాలకు వచ్చే పేషెంట్లకు అందుతున్న వైద్య సేవల అభిప్రాయాన్ని క్యూఆర్ కోడ్ లో నమోదు చేసుకునే విధంగా పేషెంట్లకు అవగాహన ఇవ్వాలని డాక్టర్లు, నర్సింగ్ సిబ్బందిని ఆదేశించారు. సుశ్రుతా భవన్, సర్జికల్ విభాగంలోని ఆపరేషన్ థియేటర్ నందు పర్యటించి యూనిట్ వైస్ గా ఎన్ని సర్జరీలు చేస్తున్నారు అనే దాని పైన ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి పేషెంట్లు తప్పని సరిగా వారి వెంట ఆధార్ కార్డు, అభా కార్డు తీసుకొని వచ్చిన యెడల ఓపి నమోదు ప్రక్రియ ఇతర సేవలు ఫాస్ట్ అందుతాయని అన్నారు. అనంతరం దీనిపైన అక్కడున్న ఒపి కౌంటర్ సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డా శ్రీరాములు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డా శివబాల నగాంజన్, డా కిరణ్ కుమార్, డా సునీల్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా మేడే

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. బళ్లారి చౌరస్తా నుంచి కర్నూలు మార్కెట్ యార్డు వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎ గఫూర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యజమానులకు అనుకూలంగా, కార్మికులకు నష్టదాయకంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారన్నారు. ఈ లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యాలయంలోనూ ఎర్ర జెండాను గఫూర్ ఆవిష్కరించారు. అంతకు ముందు పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహానికి నివాళులు అర్పించారు. కర్నూలు జిల్లా ఆలూరు, దేవనకొండ, కోసిగి, కౌతాళంలో ర్యాలీ చేపట్టారు. నంద్యాల సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ ఎర్ర జెండాను ఆవిష్కరించారు. నంద్యాల జిల్లా బేతంచర్లలో ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఉల్చాలలో సుందరయ్య చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు నారాయణ

సి బెళగల్‌లో జెండాను ఎగురవేస్తున్న జె.మోహన్

మేడే కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ

కోడుమూరు జెండాను ఎగురవేస్తున్న గఫూర్‌మియ్యా

వెల్దుర్తి మేడే కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

మద్దికేరలో మేడే సంబరాలు

టిడిపి కార్యకర్త కుమారుని పెళ్లికి ఆర్థిక సాయం

టిడిపి సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి

ప్రజాశక్తి -కోడుమూరు రూరల్

కోడుమూరు పట్టణంలో టిడిపి కుర్ని సామాజిక వర్గానికి చెందిన నేసే మాదిగుండు పద్మావతి శుక్లప్ప దంపతుల కుమారిని వివాహానికి అనువార్య కారణాల వలన టిడిపి సీనియర్ నాయకులు డి. విష్ణువర్ధన్ రెడ్డి హాజరు కాలేనందున వారి వివాహమునకు రూ 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో భాగంగా కుర్ని సంఘం నాయకులు కొంగనపాడు భాస్కర్ మాట్లాడుతూ కుర్ని సామాజిక వర్గానికి చేనేతలకు విష్ణువర్ధన్ రెడ్డి ఎల్లవేళలా అండగా ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో చేనేత భాస్కర్, ఎళ్లప్ప నాయుడు, గంగాధర్ నాయుడు, మహేంద్ర, గౌండ ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్.

నగరంలో చేపట్టిన వివిధ అబివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, లోపిస్తే సంబంధిత అధికారులదే బాధ్యత అని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం ఆయన కొత్తపేటలో నూతనంగా నిర్మించిన మురుగు కాలువలను పరిశీలించారు. అంతకన్నా ముందు ఓల్డ్ కంట్రోల్ రూమ్, పెద్దపడఖాన, అంబేద్కర్ సర్కిల్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మొత్తం రూ.44.47 కోట్లతో 330 రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, అందులో కొన్ని పూర్తికాగా, మిగిలినవి వివిధ దశలో ఉన్నాయన్నారు. ఈ పనులన్నీ పక్కా నాణ్యత ప్రమాణాలతో చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఇ సత్యనారాయణ, డిఇ గంగాధర్, శానిటేషన్ ఇంస్పెక్టర్ మునిస్వామి పాల్గొన్నారు.

ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోండి

తహశీల్దార్ రమేష్

ప్రజాశక్తి-పత్తికొండ

ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని పత్తికొండ తహశీల్దార్ ఎంఎ రమేష్ పేర్కొన్నారు. గురువారం తహశీల్దార్ ఎంఎ రమేష్ మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాలు ఇంటి స్థలం కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆధార్ కార్డు ,రేషన్ కార్డు ఫోటో తీసుకెళ్లాలని అన్నారు. మరింత సమాచారం కోసం విఆర్ఒలను సంప్రదించాలని అన్నారు.

నాయకల్ గ్రామంలో మేడే వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు జిల్లా కల్లూరు మండలం నాయకల్లు గ్రామంలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో 139వ మేడే కార్యక్రమాన్ని నాయకులు ఎస్.రవీంద్రగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్మిక పతాకాన్ని నాయకులు ఎం సుధాకర్ ఆవిష్కరించారు. ఎస్.రవీంద్ర గౌడ్, రైతు సంఘం అధ్యక్షులు బి శ్రీనివాస్ మే డే గురించి వివరించారు.

పిసిసి కార్యాలయం పై దాడి అమానుషం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పిసిసి కార్యాలయంపై బిజెపి గుండాలు దాడి చేయడం చేయడం అమానుష మనీ మాజీ ఎమ్మెల్సీ ఎంసుధాకర్ బాబు విమర్శించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. గురువారం డిసిసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిలపే హౌస్ అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో మోడీ వస్తే నల్ల దుస్తులతో నిరసన తెలపడం జరిగిందన్నారు. పీసీసీ కార్యాలయం పై దాడి చేసిన బిజెపి దుండగులను వెంటనే అరెస్టు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సి బజారన్న, బీసీ సెల్ చైర్మన్ డివి సాంబశివుడు, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు ఖాద్రి పాషా, రియాజుద్దీన్, బి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.